**Department of Obstetrics and Gynecology,**
**AIIMS, Bibibagar Starts Labor Room.**

ఆంధ్రప్రభ

# బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రిలో లేబర్ రూమ్ ఏర్పాటు

**బీబీనగర్, అక్టోబర్ 28 (ప్రభ న్యూస్):** మండలకేంద్రంలోని బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రిలో గర్భిణీ ల కోసం ప్రత్యేకంగా లేబర్ రూమ్ ఏర్పాటు చేసినట్లు ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా తెలిపారు. శుక్రవారం ఎయిమ్స్ ఆసుపత్రిలో లేబర్ రూమ్ ప్రారంభోత్సవం సందర్భంగా హోమం నిర్వహించి ప్రత్యేక పూజలు ఏర్పాట్లు చేయగా ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లేబర్ రూమ్ ప్రారంభించారు. అక్కడే ఏర్పాటు చేసిన సమావేశంలో డైరెక్టర్ వికాస్ భాటియా మాట్లాడుతూ బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రిలో గర్భిణీ లు తొమ్మిది నెలలు నిండిన తర్వాత ప్రసవం కోసం ఆసుపత్రిలో జాయిన్



పరిశీలిస్తున్న ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా

అవుతారు వారి కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన లేబర్ రూమ్ లో రెండు మూడు గంటలు అబ్జర్వేషన్ చేసి నార్మల్ డెలివరీ లేద ఆపరేషన్ చేస్తారు అని తెలిపారు. లేబర్ రూమ్ ను నవంబర్ 7 నుంచి ప్రారంభిస్తున్నట్లు శుక్రవారం లేబర్ రూమ్ కు సంబంధించి పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ నిరజ్ అగర్వాల్, డిన్ అకడమిక్ ప్రొఫెసర్ రాహుల్ నారంగ్, డాక్టర్ శ్యామల, డాక్టర్స్ నబ్నిత పట్నాయక్, నైనా కుమార్, మిశు మంగళ, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

Date: 29/10/2022, Edition: Nalgonda, Page: 13
Source : https://epaper.prabhanews.com/

# 7 నుంచి ఎయిమ్స్‌లో గైనకాలజీ సేవలు

బీబీనగర్, న్యూస్‌టుడే: యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్‌లోని ఎయిమ్స్‌లో నవంబర్ 7 నుంచి గైనకాలజీ సేవలు ప్రారంభించనున్నట్లు డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా తెలిపారు. ఎయిమ్స్‌లో ఒబిస్టిక్స్, గైనకాలజీ విభాగాల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన లేబర్ రూమ్‌ను మెడికల్ పర్యవేక్షకుడు నీరజ్ అగర్వాల్, ఆసుపత్రి డీన్ రాహుల్ నారంగ్‌తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం భాటియా మాట్లాడుతూ ఆసుపత్రిలో దశల వారీగా సేవలు విస్తరిస్తున్నామని తెలిపారు. న్యూ బార్న్ కేర్ యూనిట్‌కు కేంద్రం నుంచి రూ.3కోట్లు మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో వైద్యులు శ్యామల, నందిత, మహేశ్వర్‌రెడ్డి, సంగీత, కల్యాణి పాల్గొన్నారు.

---

## ఆరు నెలల్లో అందుబాటులోకి

# మాతాశిశు సంరక్షణ కేంద్రం



బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రి

బీబీనగర్, న్యూస్‌టుడే: బీబీనగర్ ఎయిమ్స్‌లో వైద్యసేవలు రోజురోజుకూ మెరుగుపడుతున్నాయి. గడిచిన రెండేళ్లలోనే ఓపీ, ఇన్‌పేషెంట్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. తాజాగా మాతాశిశు సంరక్షణ కేంద్రం ఏర్పాటుకు కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ రూ.3 కోట్లు మంజూరు చేసింది. ఎయిమ్స్‌లో ప్రస్తుతం 19 విభాగాల్లో సేవలందుతున్నాయి. 30 వేల అడుగుల్లో మాతాశిశు సంరక్షణ కేంద్రం భవన నిర్మాణం చేపట్టేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందించారు. ఆరు నెలల్లో గర్భిణులు, నవజాత శిశువులకు పూర్తిస్థాయి వైద్య సేవలందించనున్నారు.

### నాలుగు విభాగాలు ఏర్పాటు..

సాధారణ ప్రసవాలను పెంపొందించడమే కాకుండా క్లిష్టమైన కాన్పులు చేసేందుకు మాతాశిశు సంరక్షణ కేంద్రం ఉపకరిస్తుంది. సంరక్షణ కేంద్రాన్ని నాలుగు విభాగాలుగా విభజిస్తారు. సాధారణ ప్రసవాలకు ఒకటి, పుట్టిన శిశువుకు టెంపరేచర్, ఫీడింగ్ అందించేందుకు మరో విభాగం, 2.6 కిలోల కన్నా తక్కువ బరువు కలిగిన శిశువులు, కామెర్లు, శ్వాస, తదితర సమస్యలు ఉన్నవారికి ఇంకో విభాగం, తల్లులు, శిశువులకు ఇతర ఆపరేషన్లకు ఓ విభాగం ద్వారా సేవలందించనున్నారు.

### ఓ వైద్యురాలు, ఇద్దరు నర్సులకు ప్రత్యేక శిక్షణ

మాత, నవజాతశిశు సంరక్షణ కేంద్రంలో తల్లులు, చిన్నారులకు పూర్తిస్థాయి వైద్యసేవలందించేందుకు ప్రత్యేక నిపుణులతో పాటు ఇక్కడ పని చేసే నర్సులకు సైతం శిక్షణ ఇప్పించనున్నారు. ఎయిమ్స్‌లో పనిచేస్తున్న ఓ వైద్యురాలు, ఇద్దరు నర్సులను నవంబర్‌లో దిల్లీ ఎయిమ్స్‌కు పంపి శిక్షణ ఇప్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

### 60 సీట్లతో నర్సింగ్ తరగతులు

వచ్చే ఏడాది జూన్ నుంచి 60 సీట్లతో నర్సింగ్ తరగతులు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ముఖ్యంగా గైనకాలజీ విభాగంలో నర్సులు సైతం ప్రసవాలు చేసేందుకు వీలుగా మిడ్‌వైఫ్ కోర్సు అందుబాటులోకి తీసుకురానున్నారు. మిడ్‌వైఫ్ కోర్సు పూర్తిచేసిన నర్సింగ్ స్టాఫ్.. వైద్యురాలు లేకున్నా ప్రసవాలు చేయగలరు.

### నిర్మాణానికి రూ.3 కోట్లు మంజూరు –డాక్టర్ వికాస్ భాటియా, ఎయిమ్స్ డైరెక్టర్



బీబీనగర్ ఎయిమ్స్‌లో మాత, నవజాతశిశు సంరక్షణ కేంద్రం ఏర్పాటుకు కేంద్ర వైద్యఆరోగ్య శాఖ రూ.3 కోట్లు కేటాయించింది. ఆరు నెలల్లో నిర్మాణ పనులు పూర్తిచేసి అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి తెస్తాం. నవంబర్ 7 నుంచి ఎయిమ్స్‌లో గైనిక్ సేవలు ప్రారంభమవుతాయి. జూన్‌లో 60 సీట్లతో నర్సింగ్ కోర్సు మొదలవుతుంది.

---

# మత్స్యగి

వలిగొండ, న్యూస్‌టుడే: వ
మండలం వెంకటాపురం గ్రామ
లోని మత్స్యగిరిపై కొలువైన
త్స్యగిరి లక్ష్మీనరసింహ
క్షేత్రం వార్షిక బ్రహ్మోత్
బుధవారం నుంచి నవం
వరకు జరగనున్నాయి.
లకు ఆలయం ముస్తా
భక్తులకు ఇబ్బందుల
గకుండా మరుగ
తాగునీటి వసతి
యంపై రా
రంగురంగుల
వంటి పనుల
పత్రికలు
స్వామి,
ధులు,
న్నారు.
కేటా
షా
ద

# ప్రజా అవసరాల కోసం ఎయిమ్స్‌లో మరిన్ని సేవలు విస్తరణ

## మాత నవజాత శిశువుల సంరక్షణ లక్ష్యం
## ఎయిమ్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి
## ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా



**బీబీనగర్, అక్టోబర్ 28 అక్షరదీక్ష:**
మాత,నవజాత శిశువుల సంరక్షణ లక్ష్యంగా ఎయిమ్స్ ఆస్పత్రి ముందుకు సాగుతుందని దానిలో భాగంగానే లేబర్ రూమ్ సేవలను ప్రారంభిస్తున్నట్లు ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ వికాస్ భాటియా తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ ఎయిమ్స్ లో శుక్రవారం లేబర్ రూమ్ సేవల ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి లేబర్ రూమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి ఎయిమ్స్ లో అనేక వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఎయిమ్స్ ఆస్పత్రి తో పాటు ఇతర ప్రదేశాల్లో ఇప్పటివరకు సుమారులో రెండు లక్షల మందికి అవుట్ పేషెంట్ వైద్య సేవలు అం దించినట్లు తెలిపారు. ఈ సంజీవిని ద్వారా కూడా వైద్య సలహాలు సూచనలు సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతిరోజు 300 నుంచి 400 వరకు పైగా ఓ పి డి సేవలు అందిస్తున్నామని వివరించారు. ప్రజా అవసరాలు తీర్చేందుకు అత్యాధునిక పరికరాలను ఏర్పాటు చేసి మరిన్ని సేవలను విస్తరించాలన్నదే తమ లక్ష్యం అని అన్నారు. కోవిడ్ వంటి విపత్కర పరిస్థితులు ఎదుర్కొని ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ముందున్నట్లు తెలిపారు. 20 బెడ్ల తో ఐసీయు సేవలను సైతం అందిస్తున్నట్లు చెప్పారు. ప్రసవ సమయంలో తల్లి పిల్లలు క్షేమంగా ఉండాలని, ఏ గర్భిణీ స్త్రీ కూడా మరణానికి లోను కాకూడదని లక్ష్యం తో ముందుకు వెళ్తూ దానిలో భాగంగానే అత్యధిక పరికరాలతో లేబర్



రూములను ప్రసూతి మరియు ఐసీయూ ప్రారంభించుకుంటున్నట్లు చెప్పారు. నవంబర్ 7 నుండి పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. ప్రసూతి సేవలను అందించడంలో భాగంగా అత్యవసర సేవల సైతం అందించనున్నట్లు తెలిపారు. సాధారణ ప్రసూతి సేవలు అందించడంతోపాటు శస్త్ర చికిత్సకు సంబంధించిన సేవలు సైతం అందించినట్లు, శిశువులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సేవలు అందించేందుకు అత్యాధునిక పరికరాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఎయిమ్స్ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. మెరుగైన స్పెషలిస్ట్ వైద్యులు తోపాటు వైద్య సిబ్బంది ఉన్నారని తెలిపారు. భవిష్యత్తులో ఎమ్మార్ై సేవలు సైతం అందించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రజలకు రోగుల సంరక్షణలో విభాగం మరో ముందడుగు వేసిందన్నారు స్త్రీ జననేంద్రియ సమస్యలకు సంబంధించిన చాలా చిన్న మరియు పెద్ద శస్త్రచికిత్సా విధానాలను నిర్వహిస్తోందని, ఇందులో పొత్తికడుపు మరియు యోని గర్భాశయ శస్త్రచికిత్సలు, అడ్నెక్సల్ మాస్‌ల కోసం అన్వేషణాత్మక లాపరోటోమీలు, బార్తోలిన్ సిస్ట్‌లకు ఎక్సిషనల్ సర్జరీలు, గర్భాశయ, ఎండోమెట్రియల్ మరియు డ్రైనేజ్ బయాప్‌లు వంటి చిన్న ప్రక్రియలు ఉన్నాయి తెలిపారు.

గడ్డలు, లూప్ ఎలక్ట్రో సర్జికల్ ఎక్సిషనల్ విధానాలు, క్రయోకాటరీ రోగులను ముందస్తుగా గుర్తించడం మరియు నిర్వహిం చడం కోసం సంప్రదాయ పాప్ స్మియర్‌లను ఉపయోగించి గర్భాశయ క్యాన్సర్‌ల కోసం డిపార్ట్‌మెంట్ రోజువారీ స్క్రీనింగ్‌ను కూడా నిర్వహి స్తోందని చెప్పారు. కార్యక్రమంలో డీన్ డాక్టర్ రాహుల్ నారంగ్, మెడి కల్ సూపరింటెంట్ డాక్టర్ నీరజ్ అగర్వాల్, డాక్టర్ నట్ నీత పట్నాయక్, సైనా కుమార్, డాక్టర్ శ్యామల, డాక్టర్ మల్లేష్ తదితరులు ఉన్నారు

ABN ఆంధ్రజ్యోతి

# ఎయిమ్స్‌లో అధునాతన వైద్య సేవలు

● ప్రజా ఆరోగ్య సంరక్షణకు నిబద్ధతో సేవలు ● ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్‌భాటియా ● గైనకాలజీ, లేబర్ రూం కాంప్లెక్స్ ప్రారంభం

**బీబీనగర్, అక్టోబరు 28:** గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన, అధునాతన వైద్య సేవలు అందించడమే ఎయిమ్స్ ధ్యేయమని డైరెక్టర్ వికాస్‌భాటియా అన్నారు. శుక్రవారం బీబీనగర్‌లోని అఖిలభారత వైద్య విజ్ఞానసంస్థ(ఎయిమ్స్)లో ప్రసూతి, గైనకాలజీ, లేబర్ రూం కాంప్లెక్స్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా భాటియా మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సంరక్షణలో భాగంగా ఒక్కో విభాగాన్ని ప్రారంభించుకుంటూ ముందుకు వెళుతున్నామన్నారు. ఎంతో నమ్మకంతో ప్రజలు ఎయిమ్స్‌కు వస్తున్నారని, అందుకు సిబ్బంది కూడా అదే నిబద్ధతతో సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. లేబర్ రూమ్స్ ప్రారంభం ద్వారా మాతా, శిశు సంరక్షణ విభాగంలో మరో ముందడుగు వేసినట్లు చెప్పారు. త్వరలోనే ప్రసూతి విభాగాన్ని ప్రారంభించబోతున్నామని, తద్వారా సాధారణ ప్రసవాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వనున్నామని చెప్పారు. కొన్ని రోజుల్లో అన్ని రకాల హైరిస్క్ ప్రసూతి కేసులను తీసుకోనున్నట్లు చెప్పారు. గర్భాశయ శస్త్ర చికిత్సలు, భర్త్రులిన్ సిస్టమ్‌కోసం ఎక్సిషనల్ సర్జరీలు, స్త్రీ జననేంద్రియ సమస్యలకు సంబంధించిన మైనర్, మేజర్ శస్త్రచికిత్సలు చేపట్టనున్నట్లు చెప్పారు. గర్భాశయ క్యాన్సర్లను ముందస్తుగా గుర్తించి వైద్యం అందించడానికి పాప్‌స్మియర్లను ఉపయోగించి రోజువారీగా స్క్రీనింగ్ చేయనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ నీరజ్ అగర్వాల్, అకాడమిక్ డీన్ రాహుల్ నారంగ్, డిపార్ట్‌మెంట్ ఫ్యాకల్టీ డాక్టర్ సస్మితా పట్నాయక్, నైనాకుమార్, మిమా, మంగ్లా, అపర్ణ, మైక్రోబయాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్యామల తదితరులు పాల్గొన్నారు.




లేబర్ రూం కాంప్లెక్స్‌ను ప్రారంభిస్తున్న వికాస్ భాటియా

## నవంబర్ 7న ప్రసూతి విభాగం ప్రారంభం

అఖిలభారత వైద్య విజ్ఞాన సంస్థలో(ఎయిమ్స్) గ్రామీణ మహిళలు, గర్భిణుల సౌకర్యార్థం గైనకాలజీ, ప్రసూతి విభాగం అందుబాటులోకి రానుంది. తొలి విడతగా ఐదు పడకల సామర్థ్యంతో అత్యాధునిక వైద్య సదుపాయాలతో ప్రసూతి విభాగం నవంబర్ 7న ప్రారంభం కానుంది. ఇప్పటికే గర్భిణుల గది స్టేజ్-1 బాలింతల వార్డు, ప్రసూతి గదులను కార్పొరేట్ స్థాయిని మించి అడ్వాన్సు టెక్నాలజీతో సిద్ధంచేశారు. దీంతో తెలంగాణలోని సుమారు 10 జిల్లాల గ్రామీణ మహిళలు, గర్భిణులకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. ప్రసూతి విభాగంలో అనుభవజ్ఞులైన గైనకాలజిస్టులు, ఇతర వైద్య సిబ్బందిని నియమించారు. పుట్టిన బిడ్డల ఆరోగ్య పరిస్థితిని పరీక్షించడానికి ప్రత్యేక గదిని ఏర్పాటు చేశారు. ప్రసూతి విభాగం పక్కనే చిన్నారుల ఇంటెన్సివ్ కేర్ యూనిట్, (ఐసీయూ)అత్యవసర చికిత్సల విభాగాన్ని 10 పడకల సౌకర్యంతో అందుబాటులో ఉంచి సేవలు కొనసాగిస్తున్నారు.

Date: 29/10/2022, Edition: Yadadri-Bhuvanagiri District, Page: 5
Source : https://epaper.andhrajyothy.com

# సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యం



**వైద్య పరికరాలను పరిశీలిస్తున్న ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా తదితరులు**

బీబీనగర్ : ఎయిమ్స్ వైద్యకళాశాలలో ఏర్పాటు చేసిన ప్రసూతి, గైనకాలజీ విభాగంలో గర్భిణులకు వీలైనంత వరకు సాధారణ ప్రసవాలకే మొదటి ప్రాధాన్యం ఇస్తామని ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా తెలిపారు. శుక్రవారం మండలంలోని ఎయిమ్స్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రసూతి, గైనకాలజిస్ట్ విభాగంలోని లేబర్ రూం ప్రారంభోత్సవ, పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నవంబర్ 7నుంచి ఎయిమ్స్‌లో గర్భిణులకు ప్రసూతి సేవలు అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు. అత్యాధునిక టెక్నాలజీతో కూడిన వైద్య పరికరాలను ప్రసూతి విభాగంలో ఏర్పాటు చేశామని, పుట్టిన పిల్లల కోసం ఇన్‌టెన్సివ్ కేర్‌గ, ఐసీయూను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎయిమ్స్ డీన్ రాహుల్‌నారంగ్, సూపరింటెండెంట్ నీరజ్ అగర్వాల్, గైనకాలజీ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.